





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం | 13 ఆగస్టు 2025 | పేజీలు 8



# రైతుల సంక్షేమమే కూటమి ఆశయం


### కనిగిరిలో అన్నదాత సుఖీభవ రైతు సంబరాల్లో ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం అన్నదాత సుఖీభవ సంబర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి గ్రౌండ్ నుంచి 250 ట్రాక్టర్లతో చర్చి సెంటర్ మీదుగా ఒంగోలు బస్టాండ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి అక్కడ నుంచి చెక్ పోస్టు మీదుగా పండుగ వాతావరణంలో ఏఎంసి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ట్రాక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ట్రాక్టర్ నడిపి ఉత్సాహ పరిచారు. అనంతరం ఏఎంసి ప్రాంగణంలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగతా 6లో

# తాలూకా స్టేషన్‌కు డైరెక్టర్ వర్మ

### సుమారు పది గంటల పాటు కొనసాగిన విచారణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: సినీ డైరెక్టర్ రాంగోపాల్‌వర్మపై నమోదైన కేసు విషయంలో మంగళవారం విచారణ నిమిత్తం ఒంగోలు తాలూకా స్టేషన్ పోలీసుల ఎదుట హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసిన విషయంలో వర్మపై నవంబర్ 10న మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. గతంలో ఫిబ్రవరి 7న విచారణకు హాజరయ్యారు. మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో మంగళవారం రాంగోపాల్‌వర్మ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు సుమారు పది గంటల పాటు విచారించారు.



# ఒడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్

### రాష్ట్రస్థాయి ఛైర్మన్ పదవి కేటాయించినప్పటికీ ఒడా ఛైర్మన్‌గా అవకాశం

### ఉమ్మడి జనసేన పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా షేక్ రియాజ్ నియమితులైయ్యారు. మంగళవారం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ పేరు ఖరారు అయ్యింది. ఈ మేరకు ప్రకాశం జనసేన శ్రేణుల్లో హర్షం వ్యక్తం అయ్యింది. గత నామినేటెడ్ పదవుల జాబితాలోనే ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర స్థాయిలో ఛైర్మన్ పదవిని కేటాయించినప్పటికీ షేక్ రియాజ్ ఛైర్మన్ బాధ్యతలు ఇప్పటి వరకు స్వీకరించారు. అనూహ్యంగా ఒడా ఛైర్మన్‌గా రియాజ్‌కు అవకాశం దక్కింది. దీంతో ఉమ్మడి ప్రకాశం జనసేన శ్రేణుల్లో హర్షం వ్యక్తం అయ్యింది.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా
# కూటమి పాలన

### రైతుల సంక్షేమం కోసం పాటుపడుతోన్న ప్రభుత్వం

### గిద్దలూరు పట్టణంలో అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా 450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

### సీఎం చంద్రబాబు చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

### ర్యాలీలో ట్రాక్టర్ నడిపిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డు నుంచి కుమ్మరాంకట్ట సెంటర్ వరకు అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా నియోజకవర్గంలోని రైతు సోదరులు సుమారు 450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని, విత్తనం కొనుగోలు నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నామని తెలిపారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం మిగతా 6లో




# రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు

### పంపిణీని పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్‌ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్‌ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి మంగళవారం అన్నదాత సుఖీభవ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కాస్ట్ సుమోటో డ్రైవ్, డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎంక్వయిరీ పెండేన్సీ, జాయింట్ ఎల్‌పీఎం సమస్యకు పరిష్కారం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్‌ఏ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ మిగతా 6లో




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఆయకట్టు చివరి వరకు సాగునీరు: ఎమ్మెల్యే ఆనందబాబు





అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆయకట్టులో ఉన్న చివరి ఎకరా వరకు సాగునీరు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనం దబాబు అధికారులకు సూచించారు. మంగళవారం అమృతలూరు మండలం కూచిపూడి ఇరిగేషన్ లాకులు వద్ద ఇరిగేషన్ మరియు డ్రైనేజ్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మరియు రైతులతో ఆనందబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు మాట్లాడుతూ చివరి ఎకరా వరకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. దానికి సంబంధించి కాలువల మీద ఏదైనా పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే రైతు సోదరుల నుంచి వచ్చినటువంటి వినతులను స్వీకరించి అధికారుల తో మాట్లాడి ఆపనులు కూడా పూర్తయ్యే విధంగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగే షన్ మరియు డ్రైనేజీ అధికారులు,వేమూరు నియోజ కవర్గం లోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు,ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్ని వర్గాల కోసం పనిచేసేది కూటమి: వేగేశన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల అందరి కోసం పనిచేస్తున్నది కూటమి ప్రభుత్వం మాత్రమేనని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్లపాలెం మండలం పేరలి గ్రామ మాజీ సర్పంచ్ మీరయ్య ఆధ్వర్యంలో 30 మంది వైసిపి నుంచి టీడీపీ లోని చేరారు. వారందరికీ ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ పేదలపక్షంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని స్వచ్ఛందంగా పార్టీ పట్ల ఆకర్షితులైన వారిని పార్టీలోకి వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీరు సక్రమంగా అందక రైతులు ఇబ్బందులు పడే వారన్నారు. గతంలో 300 వందల ఎకరాలకు సాగునీరు అందించే ఇసుక ఛానల్ వ్యర్థాలతో నిండి నీరు పారుదల లేక పొలాలకు నీరు అందక రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భూపతిరావు భూపతి,ఎం.తిరుపతయ్య ,ఎస్ కే బాజీ ,వసంత రెడ్డి ,కట్టా సుజాత ,సమ్మెట నాగేంద్రరెడ్డి, పమిడి రవి తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగల నివారణకు 'ఆల్‌బెండాజోల్'

అద్దంకి, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మాత్రమే శ్రీరామరక్షగా నిలుస్తాయని మోదేపల్లి వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీహర్ష అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మోదేపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల నందు మంగళవారం మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. కొటికలపూడి పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీ హర్ష పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి ఆగస్టు నెలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. మొత్తం 4833 మంది విద్యార్థులకు గాను మొదటి రోజు 4654 మంది విద్యార్థులకు ఈ మాత్రలను మింగించి 96.2 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. మిగిలిన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 20వ తేదీన ఆల్ బెండజోల్ మాత్రలు మిగించడం జరుగుతుందన్నారు.



## బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు వినియోగించుకోవాలి

చెరుకుపల్లి, వేమ్యాస్: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరిన్ని సేవలు అందించటానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని డీజీఎం సంపత్ అన్నారు. మంగళవారం మండలంలోని కుంచాల వారి పాలెంలో చెరుకుపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సోషల్ సెక్యూరిటీ స్కీం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం సంపత్, జోనల్ మేనేజర్ బంగారు రాజు, ఆప్కో మాజీ డైరెక్టర్ దివి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ జన్ధన్ యోజన కింద సున్నా బ్యాలెన్స్ తో గతంలో ఖాతాలు తెరిచిన వారందరూ మరల వేలిముద్రలు వేసి ఈ కేవైసీ ద్వారా తమ ఖాతాలను వాడకం లోకి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. దివి రాంబాబు మాట్లాడు తూ గ్రామాల్లోని ప్రజలు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తీసుకొని నష్ట పో కుండా బ్యాంకు రుణాలు పొందాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ అధికారులు సంతానం, ఫణి కుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ సుజివరాణి, క్రెడిట్ ఇంచార్జ్ లు మాధవి, నర్మదా, పంచాయతీ కార్యదర్శి గౌస్ రబ్బాని, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

## శక్తివంతమైన ఆయుధంగా ఆల్‌బెండాజోల్ మాత్రలు



నగరం, మేజర్ న్యూస్ : నులి పురుగులు, ఇతర అనేక రకాల పరాన్న జీవుల ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా ఆల్‌బెండజోల్ మాత్రలు శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రెబ్బా జాన్‌ప్రసాద్ అన్నారు. మంగళవారం ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి పరిధిలో ఆయా పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1-19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు 5461 మంది ఉండగా 5168 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆల్‌బెండాజోల్ మాత్రలు పంపిణీ

నగరం, మేజర్‌న్యూస్: హానికరమైన వ్యాధికారక క్రిముల బారినపడకుండా, ఆహార లోపాలు, పరిశుభ్రమైన అలవాట్లను విద్యార్థులు పెంపొందించుకోవాలని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. మంగళవారం కళాశాల జంతుశాస్త్ర విభాగం, ఆక్వాకల్చర్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆల్‌బెండజోల్ మాత్రలు 450 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల జంతు శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ కె. సురేష్‌బాబు, ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాయుడురెడ్డి, వ్యాయామ శాఖాధిపతి వి. సాంబమూర్తి, అధ్యాపకులు బి. అనూరాధ, సిహెచ్ సుధీర్, ఆశా కార్యకర్తలు ఎ. ఎస్తేరురాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో"జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం"ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు రెవెన్యూ తాసి ల్దారు ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ శాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా,పిల్లల ఆరోగ్యానికి అత్యంత ముఖ్య మైన నులి పురుగుల నివారణ గురించి తాసిల్దార్ శ్రీనివా సరావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా, పాఠశాల విద్యార్థులం దరికీ నులి పురుగుల నివారణకు ఉపయోగించే ఆల్బెం డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లల్లో నులిపురుగుల వల్ల కలిగే పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యల నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు చందు లూరి రామకోటేశ్వరరావు, వైద్యశాల సిబ్బంది, పాఠ శాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా




సంతనూతలపాడు, మేజర్ న్యూస్ : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం అమలుతో ఆటో కార్మికులు ఆదాయం కోల్పో తారని వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు. జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు ప్రభుత్వాన్ని ఈ మేరకు డిమాండ్ చేశారు. సంతనూతలపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం మంగళవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సం దర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో కార్మికులకు బాడుగలు తగ్గి కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని, వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముం దు ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర పథ కం కింద సంవత్సరానికి 25000/- రూపా యలు ఆటో కార్మికులకు ఇ చ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం సమస్యలతో కూడి న వివిధ పత్రమును ఆటో కార్మికులు సంతనూతలపాడు డిప్యూటీ తహసిల్దార్ ఎస్ కే.రఫీ కు అందజేశారు. కార్యక్రమంలో మండల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె .ప్రసాద్, పి. శ్రీను, ఆటో కార్మిక సంఘ నాయకులు షేక్.రహంతుల్లా, బసవయ్య సుబ్బారావు, యు.రాఘవ తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ ఆధ్వర్యంలో 456వ రక్త దానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 456వ రక్తదాన కార్యక్రమం అద్దంకి పట్టణంలో మంగళవారం జరిగింది. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ సింగరకొండకు చెందిన మల్లవరపు భవాని (20) కి అత్యవసరముగా బి పాజిటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యులు సూచించారు. ఆ మేరకు భవాని కుటుంబ సభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావుని సంప్రదించగా, నాగులపాడు రోడ్డు లో నివాసముంటున్న వేముల జయరాం (34) ని ప్రోత్సహించి రక్తదానం చేయించారు. ఇది మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 456 వ రక్త దానం. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు. మురళీ సుధాకరరావుని, రక్త దాత జయరాం ని రోటరీ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు అభినందించారు.

## పట్టెం కోటేశ్వరమ్మ 21వ వర్ధంతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో మంగళవారం పట్టెం కోటేశ్వరమ్మ 21వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.పట్టెం కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె డాక్టర్ పాపోలు రమాదేవి సౌజన్యంతో పట్టెం కోటేశ్వరమ్మ భోజన శాల 2014లో హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది.వారి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వర రావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎస్.ఎం.సి చైర్మన్ అత్తోట సుగుణ కుమారి విచ్చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సజావుగా ముగిసిన సర్వసభ్య సమావేశం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకంలో అత్యధిక అవినీతి జరుగుతుంది సర్పంచ్ దూదేకుల పెద్దమస్తాన్ ఏపీయం అందుబాటులో లేక ద్వాక్రా మహిళలకురుణాలు అందక ఇక్కట్లు ఎంపీటీసి దేవిరెడ్డి పార్వతి తర్లుపాడు మండలం కేంద్రం అయిన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్య క్షతన ఎంపీడీఓ బుర్రిచంద్రశేఖర్ పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలుశాఖలపై సమీక్షా నిర్వహించారు మొదటిగా పారిశుధ్యంపై సమీక్షా నిర్వహించగా ఈపిఓ ఆర్డీటి మాట్లాడుతూ అన్ని పంచాయితీలలో వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కాలువలు పూడికలు, నీరు నిలబడకుండా, బ్లీచింగ్ పై చర్యలు చెపడతామణి తెలిపారు. కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ బిల్లులు అవ్వక సర్పంచ్‌లు ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తీసుకెళ్లగా 15వ ఆర్థిక సంఘం నిధులు పడలేదని త్వరలో పడితే తమ బిల్లులు అవుతాయని అన్నారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై సమీక్షా నిర్వహించగా ఏపిఓ రమణి మాట్లాడుతూ కొత్తగా క్యాటిల్ షెడ్లు నిర్మాణంపై ప్రపోసల్స్ పంపామని 2025-2026 కు 5లక్షల పని దినాలు ఉండగా 2.5 లక్షలు పని దినాలు జరిగాయని అన్నారు, రైతులకు హార్టీకల్చర్ ద్వారా నిమ్మ, మామిడి, బత్తాయి, వేసే రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేతగుడిపి సర్పంచ్ ఎన్ఆర్‌జిఎస్‌లో కేతగుడిపిలో అత్యధికంగా అవినీతి జరుగుతుందని పనికి వచ్చిన రాకున్న దొంగ మస్టర్లు వేసుకుంటున్నారని ఏపీఓ రమణి దృష్టికి తీసుకెళ్లగా ఏపీఓ మాట్లాడుతూ నేను ఏపీఓగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అయ్యిందని అన్ని జిపిలలో వర్క్ జరిగిన ప్రదేశాలను పరిశీ లించటం జరుగుతుందని ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. డిఆర్ డి ఏ పై సమీక్షా నిర్వహించగా ఏపీయం రమేష్ మాట్లా డుతూ పొదుపు మహిళలకు రుణాలు ఇస్తున్నామని తెలుపగ మీర్జపేట ఎంపీటిసి దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి, సర్పంచ్ మస్తాన్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో ఏపీఎమ్‌ని చూడటం ఇదే తొలిసారని మహిళలకు రుణాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని అడుగుతుండగా మధ్యలో వెలుగు కార్యాలయ సిసి సురబయ్య జోక్యం చేసుకొని అన్ని పనులు చేస్తుంటే ప్రశ్నిస్తారా అని కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్‌తో మాట మాట జరుగుగా మండలస్థాయి అధికారి ఏపీఏం ఉండగా సిసి ఎవరు మాట్లాడటానికి సమస్యలు అడిగే హక్కు లేదా మాకు అంటూ సర్పంచ్ పెద్ద మస్తాన్ సి సి సురబయ్య పై ఆగ్రహం వ్యక్తం చేశారు సభా అధ్యక్షులు ఎంపీడీఓ, ఎంపీపీ, సిసి న సర్దుమనించారు. విద్యుత శాఖ పై సమీక్షా నిర్వహించగా ప్రతిగ్రామం లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రతి గ్రామంలో త్రిఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు మండలంలో డెబ్బై శాతం పూర్తి అయ్యిందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకోవాలని సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

ఫారెస్ట్ శాఖ పై సమీక్షా నిర్వహించగా తర్లుపాడు మండలం రెండు నర్సరీలు ఉన్నాయని మొక్కలు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణం ను కాపాడాలని అన్నారు, సర్వసభ్య సమావేశానికి రాని శాఖల అధికారులకు మేమే జారీ చేయాలని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఎంపీడీఓకి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 9820 విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు పంపిణీ



తాళ్ళురు మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల దినో త్సవం సందర్భంగా మంగళ వారం మండలంలోని తాళ్లూరు, తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 9820 మంది విద్యార్థులకు ఆల్ బెండా జోల్ మాత్రల పంపిణీ లక్ష్యంగా వైద్యశాఖ ఆయా అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఉపా ధ్యాయుల సహకారంతో మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తాళ్లూరు పీహెచ్సీ పరిధిలో 4317 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ లక్ష్యంగా వైద్యాధికారి డాక్టర్ పి.ప్రవీణ్, డాక్టర్ సీ రాజేష్‌యాదవ్‌లు, హెచ్‌వి రవి, సిబ్బంది పాల్గొని మాత్రలు పంపిణీ చేసారు. తూర్పుగంగవరం పీహెచ్సీ పరధిలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌లు పాల్గొని ఆయా పాఠశాలలో 5503 విద్యార్థులకు ఆల్ బెండా బెండా జోల్ మాత్రలు 5231 మందికి పంపిణీ చేసారు. గైర్హాజరు అయిన 272 మందికి 20వ తేదిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మాత్రలు అందజేస్తామని తెలిపారు. హెచ్ఐఓ చంద్ర శేఖర్, పీహెచ్ఎన్ రవణ, హెచ్ వీ నుశీల, హెచ్ఎ గోపి నాయక్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు పీహెచ్సీ పరిధిలోని అన్ని గ్రామాలలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఆద్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక కార్యక్రమ అధికారిణి (డిఐఓ) డాక్టర్ కమలశ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లక్ష్యం 3,271 మంది కాగా 3,225 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. 98% లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి సుధామణి సీ హెచ్ ఓ మాధవరావు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన డిపిటిఓ సత్యనారాయణ



కనిగిరి, మేజర్‌న్యూస్:కనిగిరి ఆర్టీసి డిపోను ఒంగోలు డిపిటిఓ సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ప్రయాణికులకు ఏర్పాటుచేసిన తాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, ప్రయాణికులు వేచి ఉండే బెంచీలు, ఆర్టీసీ ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే బస్సు కండిషన్లు పరిశీలించారు. గుడిపాడు కొత్త పాలెం రూట్ ను సందర్శించి ఈ పథకం పై గ్రామ ప్రజలకు అవగాహన కలిగించి గ్రామాలకు అవసరమైన బస్సు సర్వీస్‌లను ఏర్పాటుచేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం లక్ష్యాలను చేరుకోవడానికి మరింత కృషి చేయాలని సిబ్బందికి డిపిటిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహమ్మద్‌సయనా బేగం పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మంగళవారం ఎస్ఎహ్‌జి గ్రూపుల వారికి జీవనోపాధి పెంచుకునే విధంగా, పెరటి కోళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఒక యూనిట్ ధర రూ.5వేలు నిర్ణయించారు. వీటిని గ్రూప్‌సభ్యులు తీసుకొని పెంచుకోవడం ద్వారా వారి జీవనోపాధి పెంచుకునే విధంగా తోడ్పడుతుందని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేటపాలెం ఎంపీడీఓ, ఎం.రాజేష్, వెలుగు ఏపీఎం కే.అంజి బాబు, క్లస్టర్ సీసీలు, విజయలక్ష్మి, చిన్నయ్య, అనురాధ, విఓఏలు, వివిధ గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నాగార్పమ్మ కొలుపుల్లో దారపనేని




పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామం మంగళ వారం భక్తి మయంగా మారి పోయింది. నాగార్పమ్మ దేవస్థానంలో చెనికల వెంకటయ్య- పెదవెంగమ్మ దంపతులు కుమారులు చలపతి దంప తులు, కిరణ్ దంపతులు, రవిదంపతులు, శ్రీనివాసులు కుటుంబ సమేతంగా కొలుపులను ఘనంగా నిర్వహించారు. భక్తి వాతావరణంలో అడుగు పెట్టిన కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలుపులకు విచ్చేసిన భక్తులకు చెనికల వెంకటయ్య కుటుంబసభ్యులు అన్నదానం నిర్వహించారు. తూర్పుకోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాలకొండయ్య, చినమాలకొండయ్య, మాధవ, మానం మల్లికార్జున రావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రాములు, లక్ష్మణ్, చెనికల రమణాచార్యులు, దారపనేని నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకల్లో మండల టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ఉపాధిహామీ పథకం ఏపీఓ శ్రీనివాసనాయక్ శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ ప్రత్యూష వెంకటేశ్వర్లు వివాహ రిసెప్షన్ వేడుకల్లో మంగళవారం మండల టిడిపి నాయకులు పలువురు పాల్గొని నూతన దంపతులు వెంకటే శ్వర్లు ప్రత్యూషలను ఆశీర్వదించి వివాహ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, పోకల మాల్యాద్రి, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), జమకాల బ్రదర్స్, కె.వెంకటకొండయ్య, చావా శేఖర్, కోట గిరి ప్రసాద్, మండలానికి చెందిన ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.


## చినారికట్ల, రేగడపల్లి సొసైటీ అధ్యక్షులుగా సానికొమ్ము, కనకంలు నియామకం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నారికట్ల, రేగడపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా నాగంపల్లి గ్రామస్తుడైన మాజీ వైస్ ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి,మంగాపురానికి చెందిన టిడిపి మాజీ మండల కన్వీనర్ కనకం నరసింహారావులు ఎన్నికయ్యారు. వారి నియమకాలను అధికారికంగా ప్రకటించారు. తమకు సొసైటీ అధ్యక్షులుగా పదవులు ఇప్పించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారా యణ రెడ్డికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. సహకరించిన మండలపార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.

## హెడ్‌పోస్ట్ ఆఫీసులో సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని హెడ్‌పోస్ట్ ఆఫీసులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పోస్టల్ ఉన్నతాధికారులను కోరారు. హెడ్ పోస్టఆఫీస్‌లో సర్వర్ సమస్యలతో పాటు సిబ్బంది కొరత తక్కువగా ఉండడంతో నెల రోజులుగా ఖాతాదారులు సరైన సేవలను పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాతాదారుల ఫిర్యాదుమేరకు హెడ్ పోస్టఆఫీస్‌ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్ సందర్శించారు. పోస్టల్ సేవలో జరుగుతున్న జాప్యం పై వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హెడ్‌పోస్ట్ ఆఫీస్ నందు సిబ్బంది కొరత తక్కువగా ఉండడంతో పాటు నెలరోజులుగా సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో ఖాతాదారులు సేవలను పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, సర్వర్ సమస్యలను తక్షణం పరిష్కరించడంతో పాటు సిబ్బంది కొరతను పరిష్కరించాలని పోస్టల్ అధికారులను మున్సిపల్ చైర్మన్ కోరారు.

## హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బాబ్జి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా కొడవటికంటి బాబ్జిని రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం పట్ల బాబ్జి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఇరువురికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పరిశుభ్రతతో విద్యార్థుల ఆరోగ్యం పదిలం: కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: పరిశుభ్రతతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో మంగళవారం జరిగింది. చేతుల పరిశుభ్రంగా కడుక్కోవటంపై విద్యార్థులు ప్రదర్శన, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై ముఖ్య ప్రదర్శనలు విద్యార్థులను అంతగానో అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను కలెక్టర్ అందజేశారు. చేతులు శుభ్రంగా కడుగుకుని భోజనం చేస్తే నులిపురుగులను నివారించగలమని కలెక్టర్ చెప్పారు. భోజనం తినే ముందు, తిన్న తర్వాత, అలాగే మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులను శుభ్రంగా సోపు తో కడుగుకోవాలన్నారు. అలా చేయకపోతే సూక్ష్మజీవులు మీ చేతుల ద్వారా పొట్టలోకి వెళ్లి పలు రకాల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కడుపులో నులిపురుగులు ఉంటే రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. చేతుల శుభ్రంగా కడుక్కోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించగలమని స్పష్టం చేశారు. ఉన్నతమైన భవిష్యత్తు కల్పించడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడానికి ప్రభుత్వమే నేరుగా మీ వద్దకు వస్తుంద న్నారు. మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా నులిపురుగుల మందులు వాడాలని కలెక్టర్ చెప్పారు. ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, ఆర్.బి.ఎస్.కె పీవో డాక్టర్ లలితా రాజేశ్వరి, డి సి డాక్టర్ ప్రవీణ్, డిపిఎమ్ఓ డాక్టర్ మనోజ్, డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో బి మరియమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని సంవత్సరం నుండి పందొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని ఎస్టీ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ వైద్యాధికారులు పలువురు విద్యార్థులకు అల్బెన్డోజెల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శారీరక పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అదేవిధంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కడుపులో నులిపురుగులు చేరకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలో 96శాతం 5846 మంది పిల్లలకు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ మహేష్,డాక్టర్ మురళి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యల్.ఆంథోనీ, ఉపాధ్యాయురాలు పున్నమ్మ, ఉపాధ్యాయ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



## క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై శివకుమార్ మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రైని ఎస్సై రాజ్యలక్ష్మి, ఏఎస్ఐ. రామయ్య, సిబ్బంది ఉన్నారు.




## గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశములను అనుసరించి మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ నందు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చెన్నయ్య ఆధ్వర్యంలో పక్కగా డ్రైన్లో మురుగు క్లీన్ చేయుట,క్రిమిసం హారక మందులు పిచికారి చేయటం చేయించారు.కార్యక్రమంలో పాల్గొన్న భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బి.మాంజీ నాయక్ మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి అశోక్‌కుమార్ ఎనలేని కృషి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ క్రీడాకారులు కీర్తిశేషులు బోనిగల అశోక్ కుమార్ 20వ వర్ధంతి సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు ఆధ్వర్యంలో సంగం థియేటర్ సెంటర్ వద్ద గల అశోక్ కుమార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్మన్‌గా చీరాల పట్టణ అభివృద్ధికి అశోక్ కుమార్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, హెచ్ రమేష్, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కోడూరి ప్రసాద్ రెడ్డి, జాన్ చిరంజీవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఎస్సీ సెల్ నాయకులు దుడ్డు శేషగిరిరావు, చీరాల బార్ కౌన్సిల్ అధ్యక్షులు రమేష్, దేవరపల్లి బాబురావు, వాసిమల్ల శ్రీను, చిలుకోటి శ్రీనివాసరావు, కొణిదల బుజ్జి, చుండూరి వాసు, గుమ్మడి చిన్నబాబు, మార్పు గ్రగోరి, పిఎస్ డేవిడ్ కుమార్, గుర్రముచ్చు రాంబాబు, మున్నం శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్ కుమార్తెలు, అల్లుళ్లు, కుటుంబ సభ్యులు, చీరాల వెజిటేబుల్ అండ్ ఫ్రూట్స్ మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబంకు బియ్యం పంపిణీ

కర్లపాలెం, మేజర్ న్యూస్.శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి సామవారంలో భాగంగా, ఒక పేద కుటుంబానికి 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ, మా వంతు సహాయంగా బియ్యం ,నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజు, హనుమంతరావు నాయువడు, జయకృష్ణ మోహన్ రెడ్డి, భాస్కరు, కళ్యాణ్ ,పెనుమెత్స దేవేందర్ రాజు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ పథకాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల పంచాయ తీలోని అయినముక్కుల గ్రామంలో 200, 201 బూతు నందు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. మంగళవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను తెలు సుకొని సుపరిపాలన తొలి అడుగు కరపత్రా లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి కూటమితోనే సాధ్యమని, ఏడాదిలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాము. ప్రజలకు విద్య, వైద్యం, రహదారి మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. తల్లికి వందనం. 15వ తేదీ నుండి అన్నదాత సుఖీభవ, ఎన్నికల్లో హామీలను. అమలు చేస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తంగి రాల చెన్నారెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, తాతిరెడ్డి నారా యణరెడ్డి, పొందుగుల కోటిరెడ్డి, పొందు గుల రామిరెడ్డి, దూదేకుల తుమ్మలయ్య, ఎలక పాటి మరియబాబు, దర్శనం బద్రి, నీరురి మోజస్, మట్టుపల్లి సుధాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఇమ్మడి కాశీనాథ్‌ను సన్మానించిన క్రాంతికుమార్

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు తర్లుపాడు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా జనసేన పార్టీ తరపున ఎన్నికైన వెలుగు క్రాంతి కుమార్ జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ని కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు క్రాంతి కుమార్ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్‌గా అవకాశం కలిపించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌కి, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, సునీల్, మహేష్, వెలుగు పుల్లారావు, మహానంది, నాగయ్య, గుంటు మోషే, వెంకటనారాయణ, కాశయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను ఆరేపల్లి వెంకటేశ్వర్లు, శివ సింగ్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పెద్దకందుకూరు, అయ్యవారిపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

**– పంటల బీమాకు 14 వరకు దరఖాస్తుల గడువు**

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద కందుకూరు, అయ్యవారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుందని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 14 వరకు పంటల బీమాలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ముగుస్తుందని తెలియజేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఎవరికైతే డబ్బులు పడలేదు సంబంధించిన టువంటి రైతులు గ్రీవెన్స్ పెట్టుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ శేషగిరి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి రైతులకు తెలియ జేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఉద్యా నవన సహాయ అధికారి రంగనాయకులు, వెటర్నరీ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎరువుల కొరత రాకుండా చూడాలి

**కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల మంజూరుకు చర్యలు చేపట్టాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ మండల అధికారులకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ వ్యవసాయ సీజన్లో ఎరువుల కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సిసిఆర్సి కార్డుల మంజురుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, తహసిల్దార్ల ను, వ్యవసాయ శాఖ అధికార్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ఎరువుల సరఫరా, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరి శీలన, పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డుల మంజూరు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎరువుల కొరత రాకుండా రైతులు ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన గడువులోపు ఇ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను పూర్తీ చేయాలన్నారు.

ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సిలు వరకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## 14న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మధ్యాహ్నం 3గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 8కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 15వ తేదీన ఉదయం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 7.15 గంటలకు ఒంగోలులో ఎస్ఎస్ టాంక్ - 1 వద్ద వాకర్స్ అసోసియేషన్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించు జండా ఆవిష్కరణ. 7.30కి కర్నూలు రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద మిలిటరీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించు జండా ఆవిష్కరణ. 8కి ఒంగోలులో మునిసిపల్ కార్పోరేషన్ వారి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 8.45 గంటలకు ఒంగోలులో పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా యంత్రాంగం నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఒంగోలులో గోపాలనగరంలో జరుగు శ్రీకృష్ణ జయంతి మహోత్సవాల్లో పాల్గొంటారు. 6 గంటలకు ఒంగోలులో కలెక్టర్ బంగళాలో జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేయు తేనీటి విందు కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

# గొట్టిపాటి లక్ష్మి దంపతులను కలసిన ఉమామహేశ్వరపురం నాయకులు





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ను మండలంలోని ఉమామహేశ్వరపురం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమా మహేశ్వరపురం సొసైటీ పర్సన్ ఇంచార్జిగా కాటూరి గురవయ్యను నియమించారు ఈ సంద ర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ దంపతులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవినేని కోటేశ్వరరావు మండల వైస్ ఎంపీపీ వేముల జానకి రామయ్య, సొసైటీ పర్సన్ ఇంచార్జ్ కాటూరు గురవయ్య మీనిగా సాంబయ్య గంగినేని రామాంజనేయులు తదితరులు డాక్టర్ లక్ష్మీ దంపతులను కలిశారు. అనంతరం డాక్టర్ లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్‌లను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే కొండయ్యను కలిసిన శ్రీనివాసరావు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా పల్లపోలు శ్రీనివాసరావు నియామకమైనందున చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎం కొండయ్యను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యారాసు బసవేశ్వర రావు, మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్, చీరాల పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్‌కృష్ణ, స్థానిక నాయకులు పండి నరసింహారావు వైనం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య, తనయులు ఇద్దరు నూతనంగా నియమించబడిన చైర్మన్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అడవిపాలెంలో ఉపాధి పనులపై విచారణ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అడవి పాలెం గ్రామంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామస్తులు గ్రీవెన్స్ సెల్ లో చేసిన ఫిర్యాదులపై డ్వామా అధికారులు మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు ఉపాధిహామీ పథకం కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదా రులతో మాట్లాడి నివేదికను తయారు చేసినట్లు వారి తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధికారులు వెంట సర్పంచ్ దిండు హనుమంతరావు పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ డిసి ప్రెసిడెంట్ కామన శ్రీను పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం: డిఆర్వో చినఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అత్యంత కీలకమని జిల్లా రెవిన్యూ అధికారి బి.చిన ఓబులేసు చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యాధి కారులు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఆర్ఓ మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించటం, నీరసము, ఆందో ళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచ నాలు, బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. దీని బారిన పడకుండా భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని విద్యార్థులకు చెప్పారు. చేతి గోళ్లు ప్రతివారం కత్తిరించుకోవాలన్నారు. డి.ఎం. హెచ్.ఓ. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఏడాది నుంచి 19ఏళ్ల వయసు మధ్య గల వారు 5,96,751 ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఈ సందర్భంగా డిఆర్ఓ, డి.ఎం.హెచ్.ఓ, ఇతర అధికారులు స్వయంగా ఆల్బెండాజోల్ టాబ్లెట్లను వేశారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ వాణిశ్రీ, జిల్లా క్షయ, ఎయిడ్స్ నిర్మూలన అధికారి శ్రీవాణి, డి.ఐ.ఓ కమలశ్రీ, డిపిఎమ్ఓ సౌజన్య, ఆర్.బీ.ఎస్.కే. డిపిఓ భగీరధి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వ రరావు, జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వర్, ఆర్.ఐ.ఓ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాధిక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో క్రీడా సామగ్రి పంపిణీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు మన్నం శ్రీదేవి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు, దంపతులైన గడ్డం సుబ్బరంగా వారి సతీమణి సరోజినీ దేవి పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు, గడ్డం సుబ్బ రంగయ్య సతీమణి సరోజినీ దేవి వారి అల్లుడు విద్యార్థులకు, రెండు క్లాస్ రూములకు బెంచీలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రధానో పాధ్యాయులు మన్నం శ్రీదేవి, మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరు స్కూల్‌ని గుర్తుం చుకొని ఉపయోగపడేలా ఉండాలని వారికి అభినందనలు తెలియజేశారు.

# గంజాయి విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసిన పోలీసులు

**- 8 కేజీల గంజాయి స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన దర్శి డిఎస్పీ**



పొదిలి, మేజర్ న్యూస్: పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్న 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన విలే కరుల సమావేశంలో ఆయన అందుకు సంబం ధించిన వివరాలను వెల్లడించారు. అంతర్రాష్ట్ర గంజాయి ముఠా పొదిలి ప్రాంతంలోని ఇరువురు వ్యక్తుల ద్వారా గంజాయి అమ్మకాలు చేస్తుండగా రాబడిన సమాచారం మేరకు పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. యువతను మత్తు పదార్థాలను అలవాటు చేస్తూ వారి జీవితాలను చిత్తు చేస్తున్న గంజాయి విక్రయ దారులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ టి వెంకటేశ్వర్లు,ఎస్ఐ వి వేమనను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలు చిత్తయిపోతాయని పేర్కొన్నారు. నగర పంచాయతీలో ఎక్కడైనా గంజాయి వంటి మారక ద్రవ్యాలు విక్రయిస్తే పోలీసు శాఖకు సమాచారం అందించాలని కోరారు. కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, సీఐటీ వెంకటేశ్వర్లు ఎస్సై వివేమన ఎస్బి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ గౌతమ్‌కుమార్, శివారెడ్డిలను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా కూటమి పాలన

**మొదటి పేజీ తరువాయి** చేశారన్నారు. కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చిన ఘనత జగన్‌రెడ్డిదే అన్నారు. వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దీనికి కారణం జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసుపుస్తకాల పై తన బొమ్మ వేసుకున్నారని, కూటమి ప్రభుత్వం రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని, అన్నదాత సుఖీభవ పథకం కింద, రాష్ట్రంలోని ప్రతి రైతుకు 20 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ నీటితో రిజర్వాయర్లు, 90 శాతం నీటితో నిండి కళకళలాడుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పంట డబ్బులు జమ చేసినట్టు చెప్పారు. మామిడి, మిర్చి, పొగాకు రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసిందని, వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ. 300 కోట్ల పంట నష్ట పరిహారం అందించిందని గుర్తుచేశారు. సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయని, రాయలసీమకు వరప్రదాయని అయిన హంద్రీ నివా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)తో పాటు పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేశామని, ఆగష్టు 15న మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథంలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవీ నారాయణ, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్లు గోడి ఓబుల్‌రెడ్డి, తోట మహాలక్ష్మి, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రైతు సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు, రైతు సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు

**మొదటి పేజీ తరువాయి** ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి జాయింట్ ఎల్‌పీఎం సమస్యలకు పరిష్కారం చేపేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలకొకసారి నులిపురుగుల మాత్రలను వేసుకోవాలి: వైద్యాధికారి శరత్‌చంద్ర



పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని వైద్యాధికారి శరత్ చంద్ర అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్ధులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే సమయంలో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నుదుపురుగుల మాత్రలు వేసుకోవాలని లేకుంటే వాటి వల్ల వచ్చే అనారోగ్య పరిస్థితులను విద్యార్థులకు ఆయన వివరించారు. అనంతరం కెజిబివి లోని మొత్తం 224 మందికి గాను 215 మంది విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు స్వియ పర్యవేక్షణలో మింగించారు. కార్యక్రమం లో కెజిబివి హెడ్ మాస్టర్ అనురాధ, మెరీనా ,ఎన్ ఎమ్స్ విజయ, లక్ష్మీ ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి మరియు కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడిఎఫ్ గ్రామాలను పరిశీలించిన ఎంపిడివో బృందం

కొమరోలు, మేజర్‌న్యూస్: ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజెస్‌ను పరిశీలనలో భాగంగా గీతాలు ఎంపీడీవో రమణారెడ్డి, కొమరోలు ఎంపీడీవో చెన్నారావుల ఆధ్వర్యంలోని టీం సభ్యులు కొమరోలు మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో తనిఖీలు చేపట్టి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాజుపాలెం, ముక్తాపురం, బాదినేని పల్లి, సురావారిపల్లి, రెడ్డిచర్ల, పుల్లారెడ్డిపల్లి, నల్లగుంట్ల, తాటిచెర్ల గ్రామపంచాయతీలలోని పై అధికారులు సూచించిన గ్రామాలలో పాఠశాలలను, అంగన్వాడీలను, అలాగే గ్రామస్తులు వీరందరూ ఉపయోగించే టాయిలెట్లను పరిశీలించి, గ్రామం వెలుపల ఉన్న ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లను పరిశీలించడం



జరిగింది. గ్రామాలలో ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజెస్‌గా నిర్ధారించుటకు, తీర్మానించుటకు ఆ గ్రామంలోని గ్రామస్తులందరూ టాయిలెట్లను తప్పనిసరిగా వినియోగిస్తున్నరా లేదా అని అడిగి తెలుసుకుని, స్వయంగా ఫోటోలు దిగి పరిశీలించారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను గ్రామస్తులు వినియోగించుకునేలా చెత్తను సేకరించి, అక్కడికి చేరిన చెత్తను వర్మీ ద్వారా తిరిగి సంపద సృష్టించే దానికి కూడా సంబంధిత సిబ్బంది ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరిశీలించిన గ్రామాలలోని గ్రామపంచాయతీల ద్వారా తీర్మానాలను తీసుకుని సంబంధిత గ్రామంలోని నివేదికలను పై అధికారులకు పంపించనున్నట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఈవోపిఆర్‌డి రమేష్ బాబు, గిద్దలూరు, కొమరోలు ఎంఆర్సీలు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ఆశయం






**మొదటి పేజీ తరువాయి** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 46.86 లక్షల మందికి రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. కనిగిరి నియోజకవర్గం లో 49,981 మంది రైతులకు 83.96 కోట్లు కాగా మొదటి విడతలో 28.38 కోట్లు జమచేసినట్లు చెప్పారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్రాలు, యంత్ర పరికరాలు ఇచ్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబు చేసిన మంచి పనికి రైతులు ఇంత భారీగా తరలివచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తల అందరి సమైక్య కృషి వలనే మనం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. యువ గళం సారధి నారా లోకేష్ వేసిన మార్గంలో మనం ముందుకు వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్దామని కోరారు. రాబోయే రోజుల్లో కూడా కనిగిరిలో టీడీపీ జెండా ఎగరాలని, అందుకు ఇప్పటి నుంచే అందరం కష్టపడదామని పిలుపునిచ్చారు. మీకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్,



పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, సీనియర్ టీడీపి నాయకులు గాయం తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, బొమ్మనబోయిన వెంగయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, వేమూరి రామయ్య, సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, ఉప్పలపాటి హరిబాబు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, కమతం వెంకటేశ్వరరెడ్డి, టీడీపి నాయకులు కె.మారుతికుమార్, షేక్ అహ్మద్, కె.నాగప్రసాద్, బాబ్బూరి రమేష్, ఐవి నారాయణ, ఎన్‌సి మాలకొండయ్య, పి.రవికుమార్, మానం సుబ్బయ్య, కె.సురేష్, రజ్జాబ్ భాష, బిజేపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, ఇండ్ల సత్యం, జనసేన నాయకులు షేక్ రహిముల్లా పాల్గొన్నారు.

# కె.వి.పాలెం ఎస్సీకాలనీకి త్వరలో సాగర్ ద్వారా తాగునీరందిస్తాం

**చీమకుర్తి జడ్పీటిసి వేమా శ్రీనివాసరావు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం కె.వి పాలెం గ్రామంలో అనాదిగా త్రాగునీటికి దూరంగా ఉన్న ఎస్సీ కాలనీకి సాగర్ నీటి ద్వారా త్వరలో త్రాగునీరు అందించనున్నట్లు చీమకుర్తి జడ్పిటిసి మెంబర్ వేమా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కేవీ పాలెం గ్రామంలో క్రిస్టియన్ పాలెం అంబేద్కర్ నగర్ రెండు కాలనీలలో ఉన్న మెయిన్ రోడ్లు అంతర్గత రోడ్లను స్థానిక ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు త్రాగునీటి పథకం కాంట్రాక్టర్ హరిబాబు తో కలిసి సందర్శించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఎస్సీ కాలనీకి త్రాగునీరు అందించుటకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చొరవతో స్థానిక జడ్పిటిసిగా తాను బాధ్యత తీసుకొని తన స్వగ్రామమైన కె.వి పాలెం ఎస్సీ కాలనీకి పది లక్షల రూపాయలు తో నూతన పైపులైను నిర్మించి తద్వారా బహిరంగ కుళాయిలు మరియు ఇంటింటికి త్రాగునీరు ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు ఇప్పటికే కె.వి



పాలెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ గారు చీమకుర్తి మండల అభివృద్ధిని కాంక్షించే దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చొరవతో లక్ష లీటర్ల పైచిలుకు క్లోరినేషన్ చేసిన సాగర్ నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు పైపులైను త్వరలో పూర్తి చేసి ఎస్సీ కాలనీకి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించనున్నట్లు వేమా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ శాంతి ప్రియ కాంట్రాక్టర్ హరిబాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్ యోగేశ్వరరావు స్థానిక నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంబరాలకు తరలిన కూటమి శ్రేణులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పియం కిసాన్ యోజన పథకం కింద రైతులఖాతాల్లో నగదు వేసినందుకు కృతజ్ఞతగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరుగు రైతుసంబరాలకు మంగళవారం మండలకేంద్రమైన సిఎస్ పురం నుండి మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య అధ్వర్యంలో భారీగా ట్రాక్టర్లు కూటమి నాయకులు తరలి వెళ్లారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికలహామీలలో సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి అధికారం చేపట్టిన తరు వాత హామీలను ఒకొక్కటిగా అమలుచేసి ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా ప్రజల అభిమానాన్ని కూటమి ప్రభుత్వం పొందినట్లు అన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం కింద నిధులు విడుదలచేసి ప్రజాసంక్షేమం టిడిపి కూట మి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగ య్య, యన్.సి.మాల కొండయ్య,ఇంద్ల వెంకట సత్యం (బిజెపి అధ్యక్షుడు), మన్నేపల్లి సురేష్, బొబ్బూరి రమేష్, పోకల మాల్యాద్రి, మన్నేపల్లి కార్తీక్, కామ నబోయిన వెంకటస్వామి (సర్పంచ్), సారెవెంకట సుబ్బయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, బందారు వెంకట రా మయ్య, తోట వెంకటేశ్వర్లు, బి.వెంకట రమణ, కె.వెంకట కొండయ్య,, డి.నాగ రాజు, వి.వెంకటనారాయణ,గుర్రంనారాయణ,ఉద్దిరమణ,బి.తిరపతయ్య ,ఇంద్లమూగాయ్య,రమణయ్య,పోకలమనోహర్,కె.సతీష్,యస్.రమణయ్య,కె.ప్రసాద్,ఏ.గురవయ్య, షరీఫ్ ట్రాక్టర్ల యజమానులు, రైతులు పాల్గొన్నారు.



## కాలువలోకి దూసుకెళ్లిన లారీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్ : జాతీయ రహదారి పై ప్రమాద వశాత్తు లారీ అదుపు తప్పి బోల్తాపడి కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన మంగళవారం ఉదయం మన్నం అపార్ట్మెంట్ వద్ద జరిగింది.అందిన వివరాల మేరకు.. కలకత్తా నుండి చెన్నై వెళ్తున్న TN 48 AQ 1828 నంబర్ గల హెవీ లారీ పైపుల లోడుతో నిండు సరుకుతో ప్రయాణిస్తూ అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడి రహదారి వెంటే ఉన్న కాలువలోకి దూసుకెళ్ళింది. అయితే ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవటంతో తృటిలో ప్రమాదం తప్పింది అని స్థానికులు అంటున్నారు.దూరప్రాంతంను నుండి లారీ ప్రయాణిస్తూ ఉండటంతో లారీ డ్రైవర్ నిద్ర మత్తులో జారుకోవటంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుసింది.అయితే ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ క్యాబిన్ లో నుండి స్వల్ప గాయాలతో బయటకు వచ్చారు.సమాచారం అందుకున్న రెండవ పట్టణ సిఐ నాగభూషణం పోలీస్ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి వివరాలు సేకరిస్తున్నారు.



## అల్‌బెండాజోల్‌తో నులిపురుగుల నివారణ

కర్లపాలెం, మేజర్ న్యూస్.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మిఅందజేశారు. నులిపురుగుల వలన పిల్లల్లో రక్తహీనతకు దారితీసి శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు.ఏడాది నుంచి 19 సంవత్సరాల పిల్లల్లో నులిపురుగుల సమస్య ఎక్కువగా ఉంటుందని 6 నెలలకు ఒక్కసారి అల్ బెండజోల్ మాత్రలు తప్పకుండా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.జ్యోతి,ఏ ఎన్ ఎం జయ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: జాతీయ నులు పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కోలలపూడి హైస్కూల్ నందు విద్యార్థులకు మందులు నోటిలో వేశారు. 175 మంది విద్యార్థులకు ఆల్బెన్డజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది నోటిలో వేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి వైద్యులు డేల్ఫిన్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు గురువారం ఇచ్చే ఐరన్ బిళ్ళలు వలన ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రవి, వైద్య సిబ్బంది మౌనిక, భవాని ఆశా సిబ్బంది గాయత్రి, రాజ్యలక్ష్మి, చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్ పెద్ద దోర్నాల లో మంగళవారం నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డా. యాగ్నిక్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి శ్యాంప్రసన్నతాంజలి . పదవ తరగతి విద్యార్థినికి నులిపురుగుల నివారణ టాబ్లెట్ అయిన ఆల్ బెండజోల్ టాబ్లెట్లు మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఏఎన్ఎం. నాగలక్ష్మి వైద్య సిబ్బంది వెంకటేశ్వర్ల రెడ్డి తదితరులు పాఠశాల విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు నమిలించి మింగించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 736 మందికి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



అద్దంకి , మేజర్‌న్యూస్ : స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలలో చైతన్యం కోసం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలి మంగళవారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారుబాబు మరియు జిల్లా ప్రధానకార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలి యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుత భారతదేశ అభివృద్ధి మరియు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం వంటివి ప్రజలలో అవగాహన కల్పించడం అన్నారు. ఈ ర్యాలి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం, భవాని సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, గాంధిబొమ్మ సెంటర్, పొట్టిశ్రీరాములు విగ్రహం మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా కన్వీనర్ జాగర్లమూడి యలమంద రావు, కోకన్వీనర్లు తమ్మన శ్రీనివాసరావు, జువ్వి రాము యాదవ్, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, రూరల్ అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి, మంగమూరి సురేష్, కొండ్రగుంట శ్రీనివాసరావు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ కొట్టిన అమరావతి రాయల్స్



బాపట్ల, మేజర్‌న్యూస్: వైజాక్ క్యాపిటల్ అమరావతి రాయల్స్ హ్యాట్రిక్ తో మంచి విజయం సాధించింది. మంగళవారం విశాఖలో క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్ మధ్య హెూరా హెూరీగా సాగిన మ్యాచ్ లో అమరావతి రాయల్స్ అద్భుతమైన విజయం సాధించారు.హనుమ విహారి టీం టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ నిర్దేశించిన 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేయగా. అనంతరం బ్యాటింగ్ దిగిన అమరావతి రాయల్స్ తరుపున గత మ్యాచ్లో 61 పరుగులు చేసి ఆదుకున్న ఎస్వీ రాహుల్ ఈసారి కూడా ఆపదలో ఉన్న టీమ్ ను అర్థ సెంచరీ(52) తో ఆదుకున్నాడు. కెప్టెన్ హనుమాన్ విహారి 37, ఆకుల విజయ్ 36 పరుగులు చేయగ,చివరిలో బందారు అయ్యప్ప 10 బంతుల్లో 26 పరుగులతో మెరుపులు మెరిపించి జట్టుకు విజయాన్ని అందించారు. దీంతో అమరావతి రాయల్స్ టీం పాయింట్స్ పట్టికలో మొదటి స్థానానికి ఎగబాకింది.మ్యాచ్ జరుగుతున్నంత సేపు అమరావతి రాయల్స్ టీం ఓనర్ భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అభిమానులతో కలిసి స్టేడియంలో సందడి చేశారు. టీం సభ్యులను ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఘనంగా అభినందించారు.

## ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని సిఐటియు ధర్నా




గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టిఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికుల ఉపాధిపై ప్రభావం పడుతుందని ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటోలు కొనుక్కునేందుకు ప్రభుత్వమే బ్యాంకుల నుండి రుణాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతోమంది చదువుకున్న యువత తక్కువ డౌన్ పేమెంట్ తోటి ఆటోలు కొనుక్కొని తమ కుటుంబా జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు పథ కంతో ఆటో కార్మికుల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. అనంతరం గిద్దలూరు మండల తాసిల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డికి సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే రఫీ, కె.హుస్సేను, నాగేశ్వరరావు, నరేంద్ర, రాజేష్, ఎస్.కె.రసూల్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగురాలిపై దాడి అమానుష చర్య

కారంచేదు, మేజర్‌న్యూస్ (చీరాల): పర్చూరు నియోజకవర్గం,కారంచేదు మండలం,కారంచేదు గ్రామానికి చెందిన పాదిలి దేవిక అనే రజక కులానికి చెందిన చెవిటి,మూగ బాలికపై ఈ నెల 8వ తేదీన ఇనుపరాడ్డుతో తల,శరీర భాగాలపై ఇంటి పక్కనే నివసించే యార్లగడ్డ శ్రీకృష్ణ ,అతని భార్య కలసి దాడి చేయడం అమానుష చర్య అని పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు అన్నారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స బాలిక దేవికను ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పియస్ మాట్లాడుతూ కృష్ణమాదిగ నాయకత్వంలో బాధితురాలికి సరైన న్యాయం జరిగే వరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసిపోరాడుతామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో నాయకులు బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం, పిడతల అభిషేక్, చుండూరు రమేష్, వీరమల్లు కోటేశ్వరరావు, పీక్కి శ్రీనివాసరెడ్డి,ఆదిశేషు, రామిరెడ్డి, జోసెఫ్,గురన్న,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.



## మహిళల ఆర్థికవృద్ధికై పెరటి కోళ్లు పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థికవృద్ధి కోసం పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య చౌదరి అన్నారు.మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎమ్ సుబ్బారావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు పెరటి కోళ్ళ పంపిణీ నిర్వహించారు. ఇ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య,మాజీ జెడ్పీటీసీ యర్లగడ్డ లక్ష్మీ,చిన్నగంజాం గ్రామ సర్పంచ్ రాయని అత్మరావు మరియు చిన్నగంజాం వైస్ సర్పంచ్ చేరుకురి రాఘవయ్య హజరై మహిళలకు పెరటి కోళ్ళను పంపిణీ చేసారు.ఇ సందర్భంగా ఏపిఎమ్ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఐదు వేలు విలువ చేసే 50యూనిట్లు కోళ్ళను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలు పెరటి కోళ్ళ పెంపకన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఇ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పోద వీరయ్య చౌదరి, యర్లగడ్డ లక్ష్మీ, ఏపిఎమ్ సుబ్బారావు,రాయని అత్మరావు, చెరుకూరి రాఘవయ్య, పర్వతరెడ్డి సారధి, నరహరి శీను, సీసీలు మాధవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తం: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. విపత్తు నిర్వహణ, పర్యవేక్షణపై ఆర్డీవోలతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.

భారీ వర్షాలతో జలమయం అయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ చెప్పారు. భారీ వర్షాలకు రూపొందించిన ప్రణాళిక సమర్ధంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను వస్తే ఏ ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలో, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాల నుంచి 2.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న అధికారులు అప్రమత్తం కావాలన్నారు. మొదటి హెచ్చరిక వెలువడనుందన్నారు. ఈ నెల 14, 15 తేదీలలో భారీ వర్షాల హెచ్చరికలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు 4 లక్షల క్యూసెక్కుల కంటే మరింత పెరిగే అవకాశం ఉందని రివర్ కన్సర్వేటర్ అధికారులు నివేదికలు వచ్చాయన్నారు. అధికారులు మందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికలతో మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ముందుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తక్షణమే సహాయక చర్యలు తీసుకోవడంపై సిద్ధం కావాలన్నారు. గ్యాస్ సిలిండర్లు, వాహనాలు, జనరేటర్లు, ప్రొక్లైన్ యంత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, రివర్ కన్సర్వేటర్ కార్యనిర్వాహక ఇంజనీర్ రవికిరణ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 9 మంది బాధితులకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ ఈ మేరకు మూడు లక్షల 38,వేల 665 రూపాయల సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల రూరల్ టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, టిడిపి నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, దావులూరి అనిల్ కుమార్, గోగినేని రాజా, మన్నం శేషయ్య, కరిచేటి వెంకటేశ్వర్లు, గోగినేని రాజా, వేల్పుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

చీరాల రూరల్ , మేజర్‌న్యూస్: పందిళ్ళపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా నియామకమైన పల్లపోలు శ్రీనివాసరావు, డైరెక్టర్ ఏరాసు బసవేశ్వరరావులకు ఎమ్మెల్యే మాలకొండయ్య శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యను వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పదవితో బాధ్యతతో పనిచేసి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్, చీరాల పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, స్థానిక నాయకులు పండి నరసింహారావు, వైనం సాంబయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జగన్మోహన్‌రెడ్డిని కలిసిన ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డిని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్‌ను కలిసిన ఎంపిపి మూడమంచు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను జగన్ అడిగినట్లు నియోజకవర్గంలో మండలంలోని రాజకీయ పరిస్థితులు వివరించినట్లు ఎంపిపి తెలిపారు. మాజీ సియం జగన్‌ను కలిసినవారిలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి టియుసి మాజీ అధ్యక్షుడు మేకల బాలు, పులిమి ఆదినారాయణ, పెరుగు సుబ్బరామయ్య, సర్పంచ్ బొట్లా చిరంజీవి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## మెగాజాబ్‌మేళాలో నిరుద్యోగులకు ఉపాధి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ బాపట్ల జిల్లా అధికారిని హారిక తెలిపారు.మంగళవారం శారద ఐటిఐ కళాశాల రేపల్లె నందు జరిగిన మెగా జాబ్ మేళాలో 18 కంపెనీలుపాల్గొని జాబ్ మేళకు హాజరైన 365 మంది నిరుద్యోగులకు గానూ 263 మందిని వివిధ కంపెనీలకు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.దాదాపుగా రేపల్లె నియోజకవర్గం పరిధిలోనే కాకుండా చీరాల ,బాపట్ల, మచిలీపట్నం , గుంటూరు తదితర ప్రాంతాల నుంచి కూడా అభ్యర్థులు ఈ జాబ్ మేళా కు హాజరవడం అయ్యారన్నారు.సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కొన్ని కంపెనీల వారు వెంటనే ఆఫర్ లెటర్ ఇవ్వడం జరిగిందని మిగతా వారికి కూడా కంపెనీ లెటర్స్ అందజేస్తారని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా కు ఎలక్ట్రో సర్క్యూట్ సిస్టమ్స్ హైదరాబాద్, 3 ఎస్సై ఎకో పవర్ ఎల్ ఎల్ పి కంపెనీ సూళ్లూరుపేట, రచన మిషన్స్ లిమిటెడ్ హైదరాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్, హెట్రో డ్రగ్స్ హైదరాబాద్, కోల్గేట్ పామోలివ్ కంపెనీ, శ్రీ సిటీ నెల్లూరు జిల్లా, జెయింట్ క్లౌడ్ టెక్నాలజీస్ హైదరాబాద్, ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్ చందోలు, డాక్టర్స్ సొల్యూషన్స్ చెరుకుపల్లె, టాటా ఎలక్ట్రానిక్స్ బెంగళూరు, ఎంఆర్ఎఫ్ చెన్నై, వసంత ఇండస్ట్రీస్ చిలకలూరిపేట, హిటాచి విజయవాడ, గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ రేపల్లె తదితరకంపెనీలు ఇంటర్వ్యూల్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకున్నారని ఆమె తెలిపారు.ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ హరీష్ , రేపల్లె శారద ఐటిఐ నుంచి ప్రిన్సిపాల్ బడుగు జ్యోత్స్న , ప్లేస్మెంట్ ఆఫీసర్ మండే ప్రసాద్, శారద కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ, విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సుధాకర్, ఆంధ్ర ప్రదేశ్ బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పరిశా వెంకటేశ్వరరావు , రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి భాస్కర రావు, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ చెన్ను నాగమల్లేశ్వరరావు, రచన మెషీన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యలవర్తి హరిప్రసాద్, శారద ఐటిఐ అధ్యాపక బృందం , తల్లిదండ్రులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన పోలేరమ్మ తల్లి కొలుపులు



తాళ్ళూరు మేజర్ న్యూస్ మండలంలోని నాగంబొట్లపలెం గ్రామంలో పోలేరమ్మ కొలుపులు ముగిసాయి. గ్రామస్తులు మంగళవారం తమకు చెందిన బంధు, మిత్రులను తమ నివాసాలకు పిలిచి విందు భోజనాలు ఏర్పాటు చేయటంతో . అధిక సంఖ్యలో బంధు మిత్రులు తరలి రావటంతో గ్రామంలో వాహనాలతో క్రిక్కిరిసి పోయినది. కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావటంతో . ఎస్ ఐ మల్లిఖార్జున రావు తన సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణ చేసినప్పటికి పూర్తి స్థాయిలో నియంత్రణ కాలేదు. గ్రామం మొదటిలో ఆర్టీసీ బస్సు నిలిచి పోవటంతో ఒక వైపు పూర్తిగా రోడ్ బ్లాక్ కావటం తీవ్ర ఇబ్బందికరంగా మారినది. గ్రామంలో ఆయా పార్టీల అభిమానులు తమకు చెందిన అభిమాన నాయకులకు పిలిచి విందు భోజనం ఏర్పాటు చేసారు. వైసీపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్చార్జి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు లు వారి అభిమాన కార్యకర్తలు, నాయకుల నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి వారి ఇచ్చిన విందును స్వీకరించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలుపు: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పులివెందుల ఒంటిమిట్టలో రాజారెడ్డి రాజ్యాంగానికి ప్రజల్లో చరమగీతం పాడారని, తొలిసారిగా ప్రజాస్వామ్య యుతంగా కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలలో జడ్పిటిసి ఉప ఎన్నికలు జరిగాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్వేచ్ఛగా ఓటేసేందుకు పోలింగ్ బూతులు వద్ద క్యూలైన్లలో నిలబడి ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని బతికిస్తున్నారు. అయితే గత 35 ఏళ్లుగా రిగ్గింగ్ సంస్కృతితో పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి గెలిచారు. ఇప్పుడు అందుకు భిన్నంగా తొలిసారిగా ప్రజాస్వామ్యం అక్కడ గెలుస్తుంది. కూటమి అధికారంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేందుకు వస్తున్నారని. అందుకే ప్రజలు మంచి పాలకులకు అవకాశం ఇచ్చే రోజులు వచ్చాయని. ఒక్క పులివెందులలోనే 100 కోట్లు జడ్పిటిసి ఎన్నికకు వైసిపి అక్రమ సంపాదన ఖర్చు పెట్టారంటే వారి దౌర్జన్యాలు ఆగడాలు ఎలా ఉంటాయో మనం అర్థం చేసుకోవచ్చుఅని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా జరిగే జడ్పిటిసి ఎన్నికలను అడ్డుకునేందుకు, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు స్వయంగా వైసిపి పార్టీ కీలక నేత ఎంపీ అవినాష్ రెడ్డి రంగంలోకి దిగటం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె విమర్శించారు.



## రాష్ట్ర స్థాయిలో రజత పతకం సాధించిన చైతన్య కృష్ణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలం చాకిచర్ల జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్య కృష్ణ రాష్ట్ర స్థాయిలో రజత పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జనార్ధన్ రావు మంగళవారం తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రా ష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి షాట్ పుట్‌లో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. విద్యార్థి రజత పథకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆర్ సుధాకర్ నెల్లూరు జిల్లా పార స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యాదగి మాల్యాద్రి నాయుడు, గ్రామస్తులు అభినందించారు.




## సీఎం సహాయనిధి పేదలకు వరం: అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం టీడీపి కార్యాలయంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ, నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన 157 కుటుంబాల బాధితులకు రూ.1కోటి 5 లక్షలు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిత్రుడి విజయమే నా సంతోషం





పామూరు, మేజర్‌న్యూస్: నా చిన్ననాటి చిరకాల మిత్రుడు నర్రా నారాయణ వ్యాపార ప్రపంచంలో మరో కొత్త శిఖరాన్ని అధిరోహిస్తున్నాడు అని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని మందడం గ్రామంలో మంగళవారం నర్రా నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడైన నారాయణ మందడం గ్రామంలో ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ సంస్థను ప్రారంభించడం ఆయన కృషి పట్టుదల మరిన్ని విజయాలు సాధించేలాగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నర్రా నారాయణ దారపనేని చంద్రశేఖర్‌కు దుశ్శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాలకాయల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కుపై అవగాహన సదస్సు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపిఓఆర్డీ టి.సుకుమార్ మాట్లాడుతూ సమాచారం చట్టం ప్రకారం సమాచారం కావాలి 10 రూపాయలు రుసుముతో ఏమి సమాచారం కావాలో అర్జీ ఇస్తే 30 రోజుల్లో సమాచారం ఇవ్వడం జరుగుతుందని అని చెప్పారు. వ్యక్తి గత సమాచారం మాత్రం ఇవ్వరు అని తెలిపారు. 30 దినములలో ఇవ్వని యడల మొదటి అప్పీల్‌కి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, టైపిస్ట్ రమణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేం ద్ర పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పం పిణీ చేశారు. విద్యార్థులందరికీ హ్యాండ్ వాష్,నులి పురు గుల వల్ల కలిగే నష్టాలు, ఎలా వ్యాప్తి చెందుతాయి వాటి వల్ల జరిగే దుష్పరిణామాలు విద్యార్థులకు అవగాహన కల్పించి మాత్రలు మింగించడం జరిగింది. ఎంపీడీఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎ.అనిల్ కుమార్ ఉలవపాడు, కరేడు ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రసన్నాంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజ నేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుదవారం జరు గుతుందని ఆలయ కమీషనర్ తిమ్మానాయుడు తెలిపారు. పర్యవేక్షకులుగా అడిగొప్పుల కార్యనిర్వహణాధికారి కాకర్ల ఆదిశేషనాయుడు హాజరవుతారన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి లెక్కింపు ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: నులి పురుగుల నివారణ కోసం ఓక్క చిన్నారులకు ఇచ్చే ఆల్బెండాజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా వుండేందుకు తోడ్పడుతుందని డాక్టర్లు కె.కీర్తి సరోజ్, బి. నాగేంద్రలు అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా మంగళవారం సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంతరావూరు, గోనసపూడి, కడవకుదురు, మోటుపల్లి గ్రామాలలో వైద్యదికారులైన డాక్టర్ కె.కీర్తి సరోజ్, డాక్టర్ బి.నాగేంద్ర ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది 1787 మంది అంగన్వాడీ, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండాజోలు టాబ్లెట్ లు మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతిఓక్కరు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని, చెప్పులు లేకుండా అరుబయట తిరగరాదని, మాత్రవిసర్జన అనంతరం చేతులు సబ్బుతో కడగాలని తెలిపారు. పోషకహర విలువలు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కె. కీర్తి సరోజ్, బి.నాగేంద్రలు, ప్రధానోపాధ్యాయులు కె.సత్యనందం, వెంకటరమణ, ఎఎన్ఎమ్ శాంతకుమారి, పాఠశాల సిబ్బంది, ఆశాలు జాయ్, లక్ష్మి పాల్గొన్నారు.

## 19వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణమాస పూజ





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 19వ రోజు మంగళవారం మద్దుల వెంకటేశ్వరరావు–అనూరాధ దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురా లు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన పారాయణ మరియు సత్సంగము నిర్వహించారు.సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ శ్రావణమాసంలో మంగళవారం చాలా విశేషమైన రోజు అని గౌరీదేవిని పూజిస్తారని, వివాహం అయిన తర్వాత మహిళలు ఐదు సంవత్సరాలు మంగళ గౌరీ నోము నోచుకుంటారన్నారు. ఈ నోములో ముత్యైదువులను పిలిచి వాయనములు ఇచ్చుకొని వారి యొక్క ఆశీస్సులు పొందుతారు. సౌభాగ్యం కలగాలని మరియు కుటుంబం ఆనందంగా సాగాలని కోరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప గృహలక్ష్మి, మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ,దర్శి శశికళ, బూర్లె హేమ పద్మ,దివ్యశ్రీ,పుష్పావతి,కొత్త మాసు లలిత, మద్దుల పద్మజ,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు లెట్రిన్ పైపులకు నైలాన్ నెట్ మెష్



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని ప్రతి ఇంటి యజమాని తమ యొక్క ఇంటి లెట్రిన్ పైపులకు నైలాన్ నెట్ ( మెష్) ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చునని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు పురప్రజలకు తెలియచేశారు లెట్రిన్ పైపులకు నైలాన్ నెట్ ( మెష్ ) కట్టటం వలన దోమలు లెట్రిన్ లోనికి వెళ్లి గుడ్లు పెట్టే అవకాశం లేదని అదే విధంగా లెట్రిన్ లోపల ఉన్న దోమలు బయటకు రాకుండా చనిపోతాయని అందు వలన ప్రతి ఇంటికి ఉన్న లెట్రిన్ గొట్టాలకు ఇలాంటి మెష్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మంగళ వారం మునిసిపల్ పరిధిలో ఉన్న ఇళ్ల లెట్రిన్ గొట్టాలకు మునిసిపల్ ప్రజరోగ్య సిబ్బంది నైలాన్ నెట్స్ కట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శా నిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు యం. సురేంద్ర కుమార్, వి. పవన్ కుమార్, కె. మహేష్, బి. కళ్యాణి, జి. వందన ప్రియదర్శిని, ఏ. జ్యోత్స్న, కె. నాగ జోతి లు పాల్గొన్నారు.



## వెల్లటూరు,పెదలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని వెల్లటూరు,పెదలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి వి బుష్ మాట్లాడుతూ ప్రతీ రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలని తెలియ చేశారు. సంబాధిత పత్రాలు తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు వారికి అందచేయాలని చెప్పారు.పంటల భీమాకు ప్రీమియం చెల్లింపు గడువు ఆగష్టు 15 తో ముగుస్తుంది,కావున రైతులు గమనించాలని ఆయన కోరారు.తరువాత ఆయా గ్రామాల్లో పసుపు,గుమ్మడి పంటలను పరిశీలించి,వాటి యాజమాన్య పద్ధతులును వివరించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ ఏ లు సాగర్,జ్యోతి,గ్రామ రైతులు పాల్గొన్నారు.


## చింతల అగ్రహారం, కటాకనిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం లోని చింతల అగ్రహారం. మరియు కటాకనిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు, ఈ. వెంకట రమణ .పాల్గొని రైతులకు ప్రత్తి పంట పై సాగు విధానం ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ఈ –పంట డిజిటల్ సర్వే, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్రీకరణ పథకాల గురించి తెలియ జేసారు. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి ఏపీ సీ. ఎన్ ఎఫ్. సిబ్బంది రైతులకు తెలీజేశారు.ఈ కార్యక్రమం ల వి.ఏ.ఏ రాజేంద్ర ప్రసాద్, ఏపీ సీ. ఎన్ ఎఫ్. సిబ్బంది శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, అదేయ్య రైతులు పాల్గొన్నారు.



## చిన్నారులకు ఆల్‌బెండాజోల్ మాత్రల పంపిణీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలులోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మంగళవారం 'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అధ్యక్షులు ధారా రవి కిరణ్మయి చెన్నయ్య మరియు ఎమ్మెల్ హెచ్పి బ్యూలా హాజరయ్యారు.ఈ సందర్భంగా,పిల్లల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన నులిపురుగుల నివారణ గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా,పాఠశాల విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణకు ఉపయోగించే ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.పిల్లల్లో నులిపురుగుల వల్ల కలిగే పోషకాహార లోపం,రక్తహీనత వంటి సమస్యల నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని అధ్యక్షులు తెలిపారు. పిల్లలు పరిశుభ్రత పాటించడం,ఆహారం తినే ముందు చేతులు కడుక్కోవడం వంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఎం.పి. వెంకటరావు మరియు ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థ సారధి మరియు వెంకటప్పయ్య లు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని,వారి చదువుపై మరింత దృష్టి సారించగలుగుతారని అన్నారు.



## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో బాగంగా కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ హైస్కూల్ లో వి ద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పేరలి ప్రభుత్వ ఆయుష్ వైద్యు లు డాక్టర్ సిద్ధార్థ వేశారు.క్రమం తప్పకుండా 6 నెలలకు ఒకసారి మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామూరు నుంచి పసుపు జాతర కనిగిరికి

### రైతు సంబరాల సభలో ఉత్సాహంగా తరలిన పలు గ్రామాల రైతులు కార్యకర్తలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు మంగళవారం కనిగిరిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో జరిగిన రైతు సంబరాల సభకు తరలి వెళ్లారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి రైతులు ట్రాక్టర్లతో సభకు వెళ్లారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ రావు,సయ్యద్ అమీర్ బాబు, యారవ ప్రసాద్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి రమణయ్య, పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్ వై.రహిముల్లా, మార్నేని రామకృష్ణ, మన్నం రమణయ్య, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, గుత్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నివారణ దినోత్సవం




కంభం, మేజర్‌న్యూస్: శ్రీవాసవి డిగ్రీ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్ నివారణ దినోత్సవం నిర్వహించారు, విద్యార్థులలో ర్యాగింగ్ దుష్ప్రభావాలు చట్టపరమైన శిక్షలు, విద్యార్థుల పరస్పర గౌరవం గురించి స్థానిక వాసవి డిగ్రీ కళాశాల నందు ర్యాగింగ్ నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వారి ఆదేశాల మేరకు విద్యార్థులలో ర్యాగింగ్ గురించి కళాశాలచైర్మన్ గోళ్ళ రత్నంబాబు(బాబుసార్ ) ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థు లకు ర్యాగింగ్ యొక్క నైతిక సామాజిక చట్టపరమైన కోణాలను వివరిస్తూ నివారణ చర్యలు మరియు బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవస్థాన నిర్మాణానికి విశ్వబ్రాహ్మణ సంఘం చేయూత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కొలువైన బ్రహ్మంగారిమఠం పరిధిలోని కందిమళ్లాయపల్లె గ్రామంలో ఈశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం పునఃనిర్మాణానికి మఠాధిపతులు వీరశివ కుమారస్వామి అధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల సంక్షేమ సంఘం వినతిమేరకు రాష్ట్రప్రభుత్వం ఈశ్వరీదేవి దేవస్థానం నిర్మాణానికి మూడుకోట్ల రూపాయలు మంజూరు చేయగా కార్పస్ ఫండ్ కింద 60లక్షల రూపాయలు ప్రభుత్వానికి జమ చేయవలసి ఉండగా ప్రకాశంజిల్లా విశ్వబ్రాహ్మణుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో తమవంతుగా దాతలనుండి సేకరించిన రెండు లక్షల ముప్పయివేల రూపాయలను మంగళవారం మఠాధిపతులు వీరశివకుమార స్వామికి అందజేశారు. ఇందులో మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన జిల్లా విశ్వబ్రాహ్మణుల సంఘం ఉపాధ్యక్షుడు వడ్డమాని నారా యణాచారి దంపతులు 5,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సంద ర్భంగా నారాయణాచారిని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అభినం దిం చారు. బ్రహ్మంగారిమఠం మఠాధిపతికి విశ్వబ్రాహ్మణ సంఘం దాతల నుండి సేకరించిన విరాళం అందజేసిన కార్యక్రమంలో జిల్లావిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ప్రధానకార్యదర్శి కె.సీతారామాంజనే యులు, ఉపాధ్యక్షుడు వడ్డమాని నారాయణాచారి, వర్కింగ్ అధ్యక్షుడు డి.విశ్వనాధాచారి, కార్యదర్శి యన్.మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## పేకాట రాయుళ్ళపై పోలీసు పంజా

### పది మంది అరెస్టు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కుంకుడుచేట్లపాలెం నందు పేకాట స్థావరంపై ఇంకోల్లు సిఐ రమణయ్య ఆధ్వర్యంలో మండల ఎస్సై రమేష్ పర్యవేక్షణలో పోలీసులు మెరుపు దాడి చేసి 10 మంది నిందితులను రెడ్ హ్యాండ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. మండల ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుంకుడుచేట్లపాలెం నందు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా 10మంది పేకాట రాయుళ్లతోపాటు రూ.1,40,520 లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు వెల్లడించారు. మండలంలో ఏవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతమ్మకు అభినందనలు తెలిపిన నాగేంద్రచారి



పామూరు, మేజర్‌న్యూస్: నంద్యాల పార్లమెంట్ మహిళా విభాగం అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ సంక్షేమాభివృద్ధి చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పామూరు టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నోస్సం నాగేంద్రచారి హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం విశ్వబ్రాహ్మణ వర్గ గౌరవాన్ని మరింత పెంచుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి పార్వతమ్మ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయ కత్వంలో ఈ నియామకం విశ్వబ్రాహ్మణ వర్గానికి లభించిన గొప్ప గుర్తింపని పేర్కొన్నారు. పార్వతమ్మ సేవా తపనతో అందరి అండతో విశ్వబ్రాహ్మణ వర్గ అభ్యున్నతికి కొత్త దిశలో పయనిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇలపావులూరు రంగసాయిపురంలో "పొలం పిలుస్తోంది"

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలం ఇలపా వులూరు మరియు రంగసాయి పురం గ్రామల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి డివి భాస్కర్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు ,కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. . అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించి ,ఆధార్ కు పొలం లింకు మరియు బ్యాంకు ఖాతాకు లింకు లేని చేసుకోవాలని సూచించారు .అలాగే గ్రామంలో రైతులు నల్లబర్లీ పొగాకును సాగు చేయవద్దని సూచించి, దానికి ప్రత్యాయంగా మినుము మరియు శనగ పంటలు సాగు సేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో సబ్సిడీ పై పనిముట్లు, పైపులు రైతులు కోరి ఉన్నారు. రైతులుకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్ , వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## అడవి పాలెంలో ఉపాధి పనులపై విచారణ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అడవి పాలెం గ్రామంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామస్తులు గ్రీవెన్స్ సెల్ లో చేసిన ఫిర్యాదులపై డ్వామా అధికారులు మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు ఉపాధిహామీ పథకం కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదా రులతో మాట్లాడి నివేదికను తయారు చేసినట్లు వారి తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధికారులు వెంట సర్పంచ్ దిండు హనుమంతరావు పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ డిసి ప్రెసిడెంట్ కామన శ్రీను పాల్గొన్నారు.

## దివ్యాంగురాలు మీద దాడిని తీవ్రంగా ఖండించిన నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి



పొదిలి, మేజర్ న్యూస్: దివ్యాంగురాలు మీద జరిగిన దాడిని జిల్లా నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి అధ్యక్షులు ముల్లా మదర్ వలి తీవ్రంగా ఖండించారు. ఇటీవల బాపట్ల జిల్లా కారంచేడు మండలంలో రజక కులానికి చెందిన చెవిటి మూగ గుడ్డి దివ్యాంగురాలు పొదిలి దేవిక మీద అగ్రకులాలకు చెందిన యార్లగడ్డ శ్రీకృష్ణ ఇనుప రాడ్డులతో మూకుమ్మడిగా ఇంటి మీదికి వచ్చి తీవ్రంగా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## హెడ్‌పోస్ట్ ఆఫీసులో సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని హెడ్‌పోస్ట్ ఆఫీసులో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పోస్టల్ ఉన్నతాధికారులను కోరారు. హెడ్ పోస్ట్‌ఆఫీస్‌లో సర్వర్ సమస్యలతో పాటు సిబ్బంది కొరత తక్కువగా ఉండడం తో నెల రోజులుగా ఖాతాదారులు సరైన సేవలను పొందలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఖాతాదారుల ఫిర్యాదుమేరకు హెడ్ పోస్ట్‌ఆఫీస్‌ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్ సందర్శించారు. పోస్టల్ సేవలో జరుగుతున్న జాప్యం పై వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. హెడ్‌పోస్ట్ ఆఫీస్ నందు సిబ్బంది కొరత తక్కువగా ఉండడంతో పాటు నెలరోజులుగా సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో ఖాతాదా రులు సేవలను పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, సర్వర్ సమస్యలను తక్షణం పరిష్కరించడంతో పాటు సిబ్బంది కొరతను పరిష్కరించాలని పోస్టల్ అధికారులను మున్సిపల్ చైర్మన్ కోరారు.

# కార్మికుల తప్పుల సంరక్షణ బాధ్యత అధికారులదే: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలపై పరిశ్రమల యాజమాన్యం, అనుబంధశాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు.కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సంక్షేమ పథకాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆ సంఘటిత రంగ కార్మికులందరిని ఈ శ్రమ పోర్టల్ లో చేర్చాలన్నారు. మన రాష్ట్రంలోని కార్మికులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు విధిగా ఈ శ్రమ కార్డులు జారీ చేయాలన్నారు. ఏ పరిశ్రమలోనైనా కార్మికుడిగా పని చేస్తుంటే వారిని తప్పనిసరిగా పిఎఫ్, ఈఎస్ఐలో రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.కార్మికులు శ్రమ దోపిడీకి గురి గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పని దినాలలో ఒకరోజుకు ఎనిమిది గంటలే పనిచేయాల్సి ఉందన్నారు. 8 గంటల పని దినాలు పక్కాగా అమలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వారానికి ఒక సెలవు తప్పనిసరిగా ఉండాలన్నారు. జాతీయ పండుగ దినాలు, ప్రభుత్వ సెలవు దినాలను కార్మికులకు వర్తింపచేయాలన్నారు. పరిశ్రమలు, వివిధ కంపెనీలకు సంబంధించిన యజమానులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులకు ఆన్ లైన్ ద్వారానే వేతనాలు అందించాలన్నారు. కార్మికులందరిని రాష్ట్ర ఎంప్లాయ్ మెంట్ పోర్టల్లో చేర్చాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్య పరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కోస్తాతీర ప్రాంతాలుగా ఉన్న బాపట్ల జిల్లాలో ఆక్వా, అనుబంధ పరిశ్రమలు, తదితర పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ త్రినాథ్, డిప్యూటీ కమిషనర్ గాయత్రిదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వెంకట శివప్రసాద్, సహాయ కార్మిక శాఖ అధికారి వి.సాయిజ్యోతి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, తదితర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆదేశాలతో కాలువకు మోక్షం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశముల మేరకు బాపట్ల మండలం చెరువు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సైడు కాలువలు త్రవ్వించారు. గతంలో ఉన్న సైడు కాలువలు పూడిపోయి మురుగు నీరు ప్రవహించే అవకాశం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అయితే సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జేసీబీతో కాలువలు త్రవ్వించారు. పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ పర్యవేక్షించారు.

## అన్నదాత సంబరాలు

**ట్రాక్టర్ల ర్యాలీలో మెరిసిన ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు**



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని అమరావతి ప్రాంగణం రైతు సంబరాల సందడితో మార్మోగింది. పసుపు పతాకాలు రెపరెపలాడుతూ, రైతు కండువాలు ఊగిపోతూ వాతావరణాన్ని పండగలా మార్చాయి. ఆ ఉత్సాహ గర్జన మధ్య అందరి చూపును కట్టిపడేసింది. కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ట్రాక్టర్ల ర్యాలీలో ముందువరుసలో నిలిచిన దృశ్యం. అలంకరించిన ట్రాక్టర్ ముందు ఆయన ఆత్మవిశ్వాసభరిత భంగిమ సభకు ప్రత్యేక శోభనిచ్చింది. రైతుల మధ్య కలిసిమెలిసి కదిలిన ఆయన ఉత్సాహం అందరికీ స్ఫూర్తినిచ్చింది. ర్యాలీ మొత్తం ఆయన సమక్షంతోనే ఉత్సాహం రెట్టింపైంది.



## ఎస్ఐ కోటేశ్వరావు పాఠశాలకు సామగ్రి పంపిణీ

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలో కస్తూర్బా బాలికలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు రాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న బాలికలకు తమ సొంత నిధులతో క్రీడా సామాగ్రిని స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గిరిధర్ శర్మ, పాఠశాల ప్రత్యేక అధికారిని డి.మాలకొండమ్మ, రాచర్ల ఏఎస్ఐ వై.ఆదిశేషయ్య, స్థానిక పోలీసులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలే కార్మిక వర్గానికి రక్షణ




కార్మికులు, ఉద్యోగులు ఐక్య పోరాటాలు చేయడం ద్వారానే హక్కు లను కాపాడుకుంటామని సిఐటియు ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు పిలుపు అన్నారు. మంగళవారం దరిశి సుందరయ్య భవనంలో షేక్ కాలే భాషా అధ్యక్షతన జరిగిన సిఐటియు దరిశి మండల 5వ మహాసభలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఆశా, అంగన్ వాడీ, మున్సిఫల్, మధ్యాహ్న భోజనం, పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచు తామని హామీ ఇచ్చారని, హామీలు అమలు చేయడం కోసం సిఐటియు కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగానే ఈరోజు ఆశా కార్యకర్తలకు జిఓఎంఎస్ నెంబరు 94 ప్రభుత్వం ప్రకటించిందని 1,50,000 గ్రాట్యూటీ, 180 రోజుల మెటర్నటీ సెలవులు, 62 సంవత్సరాలకు వయో పరిమితి పెంపు సాధించామని అన్నారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక**




దర్శి మండల కన్వీనర్ గాఉప్పు నారా యణ, కమిటీ సభ్యులుగా షేక్ కాలే బాషా, ఆలూరి ఇస్రాయిల్, గుంటు బాల గురవయ్య, జాలా సుశీలా, బోమ్మిరెడ్డి రత్నకుమారి, గర్నిపూడి జాన్ సామ్యేల్, బాజీ, జయమ్మ, పోరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, మాధవి లత, ఇత్తడి కోటయ్య ,జనరాజపల్లి యోహెహుషువా లను కమిటీ దిసభ్యులుగా జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఎన్నుకున్నారు.

# కిడ్నాప్ కథను సుఖాంతం చేసిన ప్రకాశం పోలీసులు



రాచర్ల, మేజర్‌న్యూస్: అపహరణకు గురైన బాలికను కేవలం గంట వ్యవధిలో గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ప్రకాశం జిల్లా పోలీసులు బాలిక ఆచూకీ కొనుగొనుటకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు తమ బాలికను సురక్షితంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీకి, పోలీసులకు తల్లిదండ్రులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లాలోని రాచర్ల మండలంలో జరిగిన బాలిక అపహరణ ఘటనలో పోలీసులు త్వరితగతిన స్పందించి, అపహరణకు గురైన 8 సంవత్సరాల బాలికను గంట వ్యవధిలోనే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. రాచర్ల మండలంలోని అనుములవీడు హైస్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న బాలికను, గుర్తుతెలియని వ్యక్తి ఒకరు స్కూల్‌కి వచ్చి మీ నాన్నగారు పిలుస్తున్నారు, అంటూ నమ్మించి కారులో తీసుకెళ్లారు. కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటన ఉదయం 8:30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. 10.30 నిమిషాలకు బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు రాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాచర్ల పోలీసులు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంటనే రంగంలోకి దిగారు. జిల్లా ఎస్పీ ఈ కిడ్నాప్‌ను అత్యంత తీవ్రంగా పరిగణించి, తక్షణమే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, చుట్టుపక్కల జిల్లాలైన కర్నూలు, కడప, పల్నాడు, బాపట్ల, నెల్లూరు జిల్లాల ఎస్పీలకు కూడా సమాచారం అందించి అప్రమత్తం చేశారు. జిల్లా అంతటా సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులను అప్రమత్తం చేసి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన విస్తృత తనిఖీలు, ఆకస్మిక తనిఖీలను గమనించిన కిడ్నాపర్లు భయపడిపోయి, వారు పెద్దారవీడు, దేవరాజు గట్టు వద్ద బాలికను వదిలి పారిపోయారు. బాలికను గుర్తించిన పోలీసులు బాలికను సురక్షితంగా రక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సకాలంలో పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల త్వరితగతిన చర్యలు తీసుకోగలిగామని, ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మీ పిల్లలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికను కిడ్నాప్ చేసిన దుండగులను పట్టుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తమ బిడ్డ అపహరణకు గురైన వెంటనే ఆందోళనతో, భయంతో ఉన్న సమయంలో, జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ స్వయంగా ఫోన్ చేసి, భయపడకండి, రెండు మూడు గంటల్లోగా మీ పాపను క్షేమంగా మీ వద్దకు తీసుకొస్తామని భరోసా ఇచ్చారని తల్లిదండ్రులు తెలిపారు. జిల్లా ఎస్పీ మాటలు విన్న తరువాత మేము కొంతమేర ధైర్యంగా ఉండగలిగామని, కేవలం ఒక గంటలోనే మా పాప కనిపించిందని తెలిసి ఎంతో ఆనందించామని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ జిల్లా ఎస్పీ, పోలీసులు చూపిన ప్రత్యేక చొరవ, చేసిన ప్రయత్నాలు వెలకట్టలేనివని, మా బిడ్డను సురక్షితంగా రక్షించిన పోలీసు శాఖకు హృదయపూర్వక అభినందనలు, అలాగే వేగంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మని తల్లిదండ్రులు పేర్కొన్నారు. బాలికను గుర్తిం చుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, గిద్దలూరు రూరల్ సీఐ జె.రామకోటయ్య, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ సందర్భంగా పిహెచ్సి మారెళ్ళలో సిబ్బంది ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు, మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ంలోని పరిధిలోని గ్రామాల్లోని అంగనవాడి పిల్లలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మొత్తం 3400 వరకు పిల్లలకు మందులు పంపిణీ చేసి 94శాతం సాధించారని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అల్పాహారం తినే ముందు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని దానికి వివిధ స్టెప్స్ నేర్పారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి ఆరునెలకు ఒకసారి మాత్ర తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడి విద్యాభివృద్ధి జరుగుతుందని బాగా చదువుకోగలుగుతారని సూచించారు. ప్రతి గురువారం ఐరన్ మాత్రం కూడా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, కమ్యూనిటీ హెల్త్ అధికారి డి.వెంకట్రావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెపి రాజు, హెల్త్ సూపర్వైజర్ కె. అంజమ్మ, ఏఎన్ఎం కే.పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి విమాన కళశ పునఃప్రతిష్ట ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి విమాన కళశ పునఃప్రతిష్ఠా కార్యక్రమం ఈనెల 14వ తేదీ జరుగుతుందని కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. రెండురోజుల పాటు హెూమాల నిర్వహణ అనంతరం కళశ పునఃప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం పూర్ణాహుతి జరుగుతుందని ఆయన వెల్లడించారు. కార్యక్రమాలు అన్ని ఆలయ ప్రధాన అర్చకులు భాగవతుల నృసింహాచార్యులు , అరుణాచార్యులు ఆధ్వర్యంలో జరుగురాయన్నారు. పట్టణానికి చెందిన తెదేపా నేత కోనేటి అనిల్ దాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమం ఆలయ దేవస్థాన చైర్మన్ గుంజి శ్రీనివాసరావు మరియు ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో జరుపబడతాయని ఈఓ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పెండింగ్ సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం చేపట్టిన 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం మంగళవారం ప్రకాశం భవనంలోని విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, విద్యాశాఖ సిబ్బంది శివశంకర్, వేణు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి క్యాంపస్‌లో జాతీయ జెండాలతో ర్యాలీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎందరో మహనుభావుల త్యాగ ఫలితంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం కోసం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా స్థానిక ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబుల సూచనల మేరకు మంగళవారం ఏ.కే.యూ .ప్రాంగణంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి ఆధ్వర్యంలో క్యాంపస్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, సిబ్బంది జాతీయ జెండాలను చేత పట్టుకొని స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత మాతాకీ జై అంటూ నినదిస్తూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో కలియ తిరిగారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోపాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, కెమిస్ట్రీ,, అక్వా కల్చర్, మేనేజ్మెంట్, కంప్యూటర్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కనిగిరి ,మేజర్ న్యూస్ :పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి జెండాను ఎగురవేశారు .ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ తాహిద్ మాట్లాడుతూ స్వాతంత్రం ముందు నుంచి విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఒక యూనివర్సిటీలో అవిర్భావించుకొని దేశంలోనే పెద్ద సంఘంగా విద్యార్థుల సమస్యల పరిష్కరించడానికి నిరంతరం పోరాడుతున్నదని అన్నారు.మాజీ నాయకులు షేక్ గులాం హుస్సేన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాల మీద ప్రభుత్వం విద్యార్థి సంఘాలకు స్కూల్, కాలేజీలలోకి అనుమతి లేకపోవడం సిగ్గు చేటని నూతన విద్యా విధానలను రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఉద్యమిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యాసిన్, జీపీ రామారావు, షేక్‌గులాం, టీ మోహన్, షేక్ ఖాసీంపీరా, మీరవలి, బాలిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి(కనిగిరి పట్టణ కన్వీనర్) గూడూరి సురేష్, ఇఫ్రాజ్, జీవన్, గణేష్, వంశీ, శివ, సుల్తాన్, నజీర్, నాగు పాల్గొన్నారు.






## నులిపురుగులను నివారణ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ -

కనిగిరి,మేజర్‌న్యూస్:పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నులిపురుగులు కడుపులో చేరితే, రక్తహీనత తోపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. చదువుపై కూడా విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా విద్యకే నిధులను కేటాయిస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మునిసిపల్ చైర్మన్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ సృజన,డాక్టర్ ఫణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్



దర్శి, మేజర్‌న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దర్శి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ పతాకా ఆవిష్కరణ శ్రీ పొట్టి శ్రీరాములు విద్యా సమస్యల డైరెక్టర్ నారాయణ చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం.సాయికుమార్ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ పని కొనియాడారు. ఆగస్టు 12, 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాధిక్ బాబు, శివకుమార్, క్రాంతి, సిద్దు, ఏఐఎస్ఎఫ్ దర్శి కార్యదర్శి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలసిన విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన వైసిపి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి, వైసిపి కన్వీనర్ బత్తుల శ్రీనివాసుల రెడ్డి తాడెపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో కూటమి గాలిలోను నల్లగండ్లలో వైసీపీకి అందిచిన మెజరిటి గురించి అలానే 2014, 2019, 2024 వరుస ఎన్నికల్లో హ్యాట్రిక్ మెజరిటి. సాధించి కంచుకోటగా నల్లగండ్లను ఏ విధమునా నిలబెట్టింది సర్పంచ్‌గా చేస్తున్న అభివృద్ధిని, గ్రామస్తులు, కార్యకర్తలు అందిస్తున్న సహకారాన్ని వివరి ంచారు. ఈ సందర్భంగా జగన్ శ్రీనివాసరెడ్డిని అభినందించి భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చెయలని అండగా వుంటానని హామి ఇచ్చారు. రాబోయే రోజుల్లో మంచి రోజులు ఉన్నాయని కష్టపడి పనిచేసి మనపార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యతఅందరిపై ఉందని జగన్మోహన్‌రెడ్డి తెలియజేశారు.

## 15న భారత రాజ్యాంగం కనీస అవగాహనపై సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై ఈనెల 15వ తేదీన ఒంగోలు లోని ఆచార్య రంగా భవన్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు, అనంతరం భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా భారత రాజ్యాంగంపై కనీసం అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగ సభ నిర్వాహకులు చెప్పి న్నారన్నారు. ఈ కార్యక్రమాలకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యాధి కులు, విద్యార్థిని విద్యార్థులు, దేశభక్తులు విరివి గా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సమావేశంలో ఓపిటిఆర్ చావలి సుధాకర్‌రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, గద్దం మురహరి రావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్, రిజిస్టర్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఎంఎ సలార్, నక్క అయ్యన్న, చల్లా సింగయ్య పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి



చీరాల మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా తెల్లగుంట గ్రామంలో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని నెపముతో నరేష్ అనే యువకుడుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. మంగళవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తాసిల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ యువకుడితోపాటు దళిత పల్లెపై కూడా విచక్షణారహితంగా దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. దేశంలో ఎక్కడా చూసిన దళితులపై, దళిత పల్లెలపై దాడులు పెరిగిపోయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, మున్నా, శ్రీనివాస్, విల్సన్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రజాస్వామిక జీవోలు దగ్ధం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ విద్యాసంస్థలలోకి విద్యార్థి,,ప్రజా సంఘాలు వెళ్లటానికి అనుమతులు లేకుండా ఆగస్టు ఒకటో తారీకున ప్రభుత్వం విడుదల చేసిన జీవోని వెంటనే రద్దు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఒంగోలులోని భాగ్యనగర్ కూడలిలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను దగ్ధం చేశారు. ఈ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటుకు పునాదులు వేసింది విద్యార్థి సంఘాలు కాదా, విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా పోరాటం చేసింది విద్యార్థి సంఘాలు కాదా అని ప్రశ్నించారు. కనక ప్రభుత్వం తక్షణమే విద్యార్థి సంఘాల నిషేధం కొరకు విడుదల చేసిన జీవోని వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు సిహెచ్. సిసింద్రీ బాబు, నాయకులు మోషే, విల్సన్, రాజు తదితరులు పాల్గొన్నారు.